# సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | శుక్రవారం 18 సెప్టెంబర్ 2026


## ఢిల్లీ గడ్డలో..
## మోడీ సేవా దివస్ లో విష్ణు




కదిరి సెప్టెంబర్ 17 సీమ వార్త

న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విచ్చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నభీన్ కి బిజెపి నేషనల్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి ఘన స్వాగతం పలికడం జరిగింది. ఈ సందర్భంగా నితిన్ నభీన్ స్వయంగా రక్తదానం చేసి సేవాభావానికి ఆదర్శంగా నిలిచారు. ఆయన సేవా సంకల్పం పార్టీ కార్యకర్తలతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరినీ రక్తదానం వంటి మహోన్నత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి ప్రేరేపిస్తుందన్నారు

## కార్యకర్త నుంచి నా వరకు....
## మనమంతా ఒకటే..!!

....కింది స్థాయి కార్యకర్త నుంచి మా వరకు పార్టీలో అంతా సమానమే

.....అంతా కలిసి మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేద్దాం

....ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పిలుపు

....రాప్తాడు, చెన్నేకొత్తపల్లిలో పార్టీ కార్యకర్తల సమావేశం

....రాప్తాడులో లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన శ్రీరామ్

....అన్న క్యాంటీన్ ను సందర్శించిన ఎమ్మెల్యే సునీత




రాప్తాడు సెప్టెంబర్ 17 సీమ వార్త.

కింది స్థాయి కార్యకర్త నుండి మా వరకు పార్టీలో అంతా ఒక్కటేనని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు సంబంధించి వారు పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ముందుగా రాప్తాడు టీడీపీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం చెన్నేకొత్తపల్లిలో కూడా పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ఈనెల 22వ తేదీన రాప్తాడుకు రానున్నారని.. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, అలాగే మాజీ మంత్రి పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించనున్నారని ఎమ్మెల్యే - మిగతా3లో

## అదిరిన సౌండ్‌కు ఆగిన గుండె..!!

వినాయక నిమజ్జనంలో విషాదం.

డిజే అధిక శబ్దంతో వ్యక్తి మృతి?

పోలీసుల విజ్ఞప్తి పట్టదా మనకు....

ఆగిన గుండె కు ఆదరనెవరు.



సోమందేపల్లి సెప్టెంబర్ 17 సీమ వార్త

పట్టణంలో వినాయక నిమజ్జనంలో విషాదం చోటు చేసుకుంది. సోమందేపల్లి మండల కేంద్రంలో సాయి నగర్ కు చెందిన బోయ రామాంజి కుమారుడు బోయ శ్రీకాంత్ (32) టైల్స్ వేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం వినాయక నిమజ్జనంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వాల్మీకి సర్కిల్ లో డిజె సౌండ్లకు ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. బంధువులు స్నేహితులు హుటాహుటిన పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. వినాయక మండపాలు నిమర్జనంలో డీజే లు ఏర్పాటు చేయకూడదని పోలీసులు హెచ్చరిస్తున్నా నిర్వాహకులు డీజేలు ఏర్పాటు చేసి ప్రాణా లను తీయడం శోచనీయమని పలువురు ఆరోపిస్తున్నారు. డీజేలు అధిక శబ్దం పెట్టడం వలనే శ్రీకాంత్ చనిపోయాడని బంధువులు ఆరోపిస్తున్నారు.

## నాటి పాలకుల పాపం.....
## గురుకుల విద్యార్థులకు శాపమైంది..!!

......గార్లదిన్నె గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

అసెంబ్లీ మైనారిటీ సంక్షేమ కమిటీ హామీ





గార్లదిన్నె సెప్టెంబర్ 17: సీమ వార్త.

గార్లదిన్నె మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అవసరమైన మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ (గుంటూరు తూర్పు ఎమ్మెల్యే) మహమ్మద్ నసీర్ అహ్మద్, కమిటీ సభ్యులు మరియు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ స్పష్టం చేశారు. మైనారిటీ వెల్ఫేర్ కమిటీ పర్యటనలో భాగంగా వారు గురువారం సాయంత్రం గార్లదిన్నె మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సభ్యులు, అర్బన్ ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పలు వివరాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆహారం శుచిగా ఉందా, మెనూ ప్రకారం ఆహారం పెడుతున్నారా, పుస్తకాలు యూనిఫారం అందాయా, బోధన ఎలా ఉంది అని అడుగగా, పిల్లలు వివరిస్తూ అన్నీ సక్రమంగా అందుతున్నాయని తెలుపగా సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగగా మరుగుదొడ్లు సరిగా లేవనీ, కొత్తవి నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. అలాగే వసతి తగినంత లేదని ఇబ్బందిగా ఉందని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, వారి వర్క్ పుస్తకాలను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు. పలువురు ముస్లిం విద్యార్థులు తాము నమాజ్ చేసుకునేందుకు సరి అయిన సదుపాయం లేదని తెలిపారు. అనంతరం వారు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ నీ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా పర్యటనలో భాగంగా గార్లదిన్నెలోని మైనారిటీ బాలుర - మిగతా3లో

## ప్రకృతి వ్యవసాయ బాటలో.....
## రైతుల అడుగులు...!!



క్షేత్రాల్లోకి టీఐజీఎస్ బృందం పర్యటన.

లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వివిధ ప్రకృతి వ్యవసాయ నమూనాల పరిశీలన.



అనంతపురం, సెప్టెంబర్ 17 : సీమ వార్త.

టాటా ఇన్స్టిట్యూట్ ఫర్ జెనెటిక్స్ అండ్ సొసైటీ డైరెక్టర్ డా. రాకేష్ కుమార్ మిశ్రా మరియు ఆయన బృందం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, రైతులు మరియు ఎస్ హెచ్ జి సభ్యులతో పరస్పరం మాట్లాడారు. క్షేత్రస్థాయిలో రైతులు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, వివిధ సాగు నమూనాలు మరియు వారి అనుభవాలను బృందం తెలుసుకుంది. ఈ సందర్భంగా టీ.విజయ్ కుమార్ తో జరిగిన జూమ్ సమావేశంలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు, వివిధ నమూనాలు, రైతులు మరియు ఎస్ హెచ్ జి ల భాగస్వామ్యం గురించి వివరించారు. టీఐజీఎస్ బృందం క్షేత్రస్థాయి పర్యటనలో తాము గమనించిన అంశాలు, రైతులు మరియు లతో జరిగిన పరస్పర అనుభవాలను పంచుకుంది, అనంతరం బృందం క్షేత్రస్థాయి పర్యటనలో పాల్గొంది. తరువాత రాప్తాడు గ్రామంలో రైతు శంకరయ్య సాగు చేస్తున్న 3 ఎకరాల వేరుశనగ ఘా-గ్రేడ్ మోడల్, అలాగే 20 సెంట్ల ఎటిఎం మోడల్ ను పరిశీలించారు. పంటల సాగు విధానం, క్షేత్ర నిర్వహణ మరియు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై రైతుతో మాట్లాడారు. హంపాపురం గ్రామంలో రైతు లక్ష్మీదేవి సాగు చేస్తున్న 1 ఎకరం మిరప ఘా-గ్రేడ్ మోడల్ ను సందర్శించి పంట నిర్వహణ విధానాలను తెలుసుకున్నారు. గొల్లపల్లి గ్రామంలో రైతు లక్ష్మీనారాయణమ్మ సాగు చేస్తున్న 0.5 ఎకరాల కూరగాయల ఘా-గ్రేడ్ మోడల్, 0.5 ఎకరాల టమాటా ఘా-గ్రేడ్ మోడల్ ను పరిశీలించారు. క్షేత్రస్థాయి కార్యక్రమంలో భాగంగా బీజామృతం, ఘనజీవామృతం, ద్రవజీవామృతం వంటి ప్రకృతి వ్యవసాయ ఇన్పుట్ల తయారీ విధానాలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ముఖ్యంగా విత్తన గుళికల తయారీ విధానాన్ని ప్రదర్శించి, - మిగతా3లో



# రైతులకు సాయం అందించిన సంఘం డైరీ.

....సంగం డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు సబ్సిడీ కింద పశుగ్రాసం అందజేత

**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త.** ఎల్ ని నో ప్రభావంతో వర్ష కురవకపోవడంతో సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు గోరంట్ల మండల పరిధిలోని గుంతపల్లి లో సంగం డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు గురువారం సబ్సిడీ కింద సైలెజ్ గడ్డిని పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయలసీమ జోనల్ మేనేజర్ వై పి వెంకటేశ్వర్లు ఉమ్మడి అనంతపురం జోనల్ మేనేజర్ రావి బాలాజీ గోరంట్ల మేనేజర్ శ్రీనివాసులు ఈ సందర్భంగా సంఘం డైరీ యాజమాన్యానికి పాడి రైతులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నంబూరి సురేష్ కుమార్, ముని కుమార్, సత్యనారాయణ నాయక్, కృష్ణ నాయక్, ఆపరేటర్లు రాజశేఖర్ రెడ్డి, నరేంద్ర కుమార్, రవితేజ సంగం డైరీ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు



# వినాయక వేడుకలకు... తెలుగు తమ్ముడు మనోహర్ ఆర్థిక సాయం.

.... పాలసముద్రం లో రూ, 10 వేల విరాళం.

**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త.** గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి అందులో భాగంగా ఈ సంవత్సరం వినాయక ఉత్సవాలకు అక్షరాల 10 వేలు రూపాయలు విరాళం అందించిన మనోహర్ ఈ కార్యక్రమం లో మధు స్వామి మూర్తి ,గంగాధర్ నిర్వాహకులు మహేష్,నరేష్,చైతన్య,నరసింహ పాల్గొన్నారు

# అక్షర జ్యోతిలో... 6 వ ఏట వార్షికోత్సవ సంబరాలు.

.... పాల్గొన్న... సినీ నిర్మాత జి ఎమ్ సురేష్

**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త.**సత్య సాయి అక్షర జ్యోతి శిక్షణా కేంద్రము ఆరవ



వార్షికోత్సవం కోసం వేడుకలు గురువారం స్థానిక పులేరు రోడ్డులో ఉన్న శ్రీ సత్య సాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం యొక్క ఆరో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ కమిటీ అధ్యక్షులు సినీ నిర్మాత జిఎం సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగిస్తూ ఐదు సంవత్సరాలుగా నిరంతరాయంగా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్న దేవాంగం జగదీశ్వర్ అభినందనీయులు మీరందరూ శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు సమస్త నిర్వాహకులైన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగం జగదీశ్వర్ ప్రసంగిస్తూ సొంత లాభము కొంత మానుకు వాడికి తోడుపడవై దేశమంటే



మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అన్న ఆర్యోక్తిని అనుగుణంగా సమాజానికి సేవ చేయాలనే సదాశయముతో ప్రారంభించిన టువంటి ఈ కేంద్రము ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషకరమైనటువంటి విషయమని అంతే కాకుండా భవిష్యత్తులో మరికొంత పురోభివృద్ధికి పిల్లలు చదువుకొని సమాజానికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఈరోజు పిల్లలకు చిత్రానము స్వీట్స్ నిప్పట్లు అరటిపండు చాక్లెట్లు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మరియు ట్యూటర్ భార్గవి పాల్గొన్నారు

# యోగివేమన ఆలయ సన్నిధిలో గణపతి హోమ పూజలు....


నాలుగవ రోజు కొనసాగిన పూజలు

హోమంలో పాల్గొన్న భక్తులు...

**గాండ్లపెంట, సెప్టెంబర్ 17 సీమ వార్త....**వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కటారుపల్లి లో ఉన్న యోగి వేమన ఆలయ సన్నిధిలో గురువారం పురోహితులు గణపతి హోమం పూజలు నిర్వహించారు. ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఏర్పాటుచేసిన వినాయక ప్రతిమ వద్ద పురోహితులు ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు వేదమంత్రాల నడుమ గణపతి హోమం నిర్వహించారు. ఇక్కడి ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఏర్పాటుచేసిన బలరాముడి రూపం కలిగిన వినాయక ప్రతిమను ప్రత్యేక పూలతో అలంకరించారు. ఇక్కడ జరుగుతున్న గణపతి హోమాన్ని తిలకించడానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముఖ్యంగా ఇక్కడ జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాలను తిలకించడానికి కదిరి పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అనంతరం భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు నాలుగు రోజుల నుంచి యోగి వేమన ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అన్నవరం ఆలయ కమిటీ మెంబర్



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని రొద్దం మండలం లో ఘనంగా వినాయక పూజలు కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమాని కి అన్నవరం ఆలయ కమిటీ మెంబర్ హెచ్ రామాంజనేయులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్య సాయి జిల్లా రొద్దం లో నిర్వహించిన వినాయక పూజ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులు హెచ్ రామాంజనేయులు నాయి బ్రాహ్మణ వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతో షాలు తో ఉండాలని ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యతో సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.

# శుభ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** పట్టణంలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాల్లో వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్ప పాల్గొన్నారు. జీపట్టణంలోని శివాలయంలో ఆర్. అనంతపురం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గంగాధర్ సోదరి వివాహ కార్యక్రమానికి మడకశిర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు, సత్యసాయి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, ఆర్. అనంతపురం మాజీ సర్పంచ్ అంజినమ్మ, గంగాధర్, రామకృష్ణ, రమేష్‌తో పాటు స్థానిక మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరం



**సోమందేపల్లి సెప్టెంబర్ 17 సీమ వార్త** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు మరియు 25 సంవత్సరాల ప్రజాసేవ చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో వైద్యాధికారి ఓంకార్ మండల ఆయుష్ వైద్యాధికారి అశ్విని కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో 50 మందికి పరీక్షలు చేసి వారికి మందులు అందజేశారు. అనంతరం ప్రజల ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటిస్తామని ఆరోగ్య సిబ్బందితో వైద్యాధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పార్వతమ్మ పర్యవేక్షకుడు రవీంద్ర ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సిహెచ్ఓ లు ఎంపీహెచ్ఏ లు పాల్గొన్నారు.

# 25 ఏళ్ళు మోడీ ప్రయాణం లో... అగ్రగామి గా దేశం

.... గోరంట్లలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు... హాజరైన కూటమి నేతలు.

**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త** ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 76 వ పుట్టినరోజు సందర్భంగా గోరంట్ల పట్టణం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అదే విధంగా అన్నదాన కార్యక్రమం చేసి ప్రధాన మంత్రి పుట్టినరోజు మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకుడు పాల్గొని వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 13 సంవత్సరాల ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలుగా నిర్విగంగా రాజ్యాధికారంలో కొనసాగుతూ మన దేశాన్ని ప్రపంచ దేశాలకు అగ్రగామిగా నిలిచిన దేశంలో అనేక సంస్కరణలను నేరుగా ప్రజలకు అందేలా ఇచ్చిన ఘనత మన విశ్వం గురువు నరేంద్ర మోడీ గారికి చెందుతుందని ఆయన గురించి కొనియాడారు పాల్గొన్న వారు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జనసేన మండల కన్వీనర్ సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు శంకర్ రెడ్డి నాగరాజ్ యాదవ్, జగన్, వెంకటా చలము షబ్బీర్ భాష టిడిపి నాయకులు హస్తకళ డైరెక్టర్ సోమశేఖరు,నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి మాజీ ఎంపీపీ విద్యాధరణి పసుపులేటి శ్రీనివాసులు బెల్లాల చెరువు చంద్ర గిరిధర్ గౌడ్ వడల్ చంద్ర రెడ్డి, అజంతుల్లా వెంకటేష్ గాజుల రమేష్ సి ఆర్ రెడ్డి జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ బిజెపి నాయకులు శంకర్ అశోక్ గంగాధర్, లక్ష్మిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, హేమంత్, కొర్రు ఆంజనేయులు, నగేష్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, శాంతమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జరుగు సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగ ప్రియతమ మహానేత భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా కలియుగ దైవం అయినా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు నరేంద్ర మోడీ కి ఆయురారోగ్యాలను ప్రసాదించి భారతదేశాన్ని జగద్గురు స్థానానికి తీసుకువెళ్లాలని ప్రత్యేక పూజలు జరిపించాము .అలాగే మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పాలు పండ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తమ ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సూర్యప్రకాష్ , ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ధనుంజయ , మడకశిర పట్టణ ప్రధాన కార్యదర్శి బెట్ట రామలింగ , మడకశిర పట్టణ కార్యదర్శి హరి ప్రసాద్ ,అలాగే సీనియర్ నాయకులు జై జగదీష్ , శ్రీధర్, అరవింద్ ,చక్రధర్, హరికృష్ణ, నరసింహప్ప, విజయ్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం కుంచిటి వక్కలిగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎమ్ పాండురంగప్ప హాజరై స్వామివారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్, రొల్ల మండలం కో క్లస్టర్ గుడ్డ గుడికి మారుతి ప్రసాద్, తెలుగు యువత నాయకుడు రవికుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు దాసప్పపల్లెం నాగరాజు, తెలుగు యువత నాయకుడు నవీన్ కుమార్ తదితరులు గురువారం స్వామివారిని దర్శించుకోవడం జరిగింది.

# ఘనంగా విశ్వకర్మ జయంతి, ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు.....






**తనకల్లు, సెప్టెంబర్ 17 సీమవార్త న్యూస్..** విశ్వకర్మ జయంతి మరియు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదిన సందర్భంగా ధనుంజయ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి హసనాపురం చంటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విశ్వకర్మ వృత్తిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హసనాపురం చంటి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో సంప్రదాయ చేతివృత్తిదారుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విశ్వకర్మ వృత్తిదారుల ఆర్థిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, ఆధునిక పనిముట్లు, రుణ సదుపాయం తదితర ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. విశ్వకర్మ వృత్తిదారులు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు, బీజేపీ సీనియర్ నాయకులు ఉత్తమ రెడ్డి, సుదర్శన్, జిల్లా మీడియా ఇంచార్జ్ ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల నాగార్జున, నంది శెట్టి బాబు ఓబులరెడ్డి,దుర్గేష్ వెంకటేష్ కార్యకర్తలు, వృత్తిదారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

శుక్రవారం 18 సెప్టెంబర్ 2026
సీమ వార్త

## మత్తు పదార్థంతో రైల్లో 50 గ్రాముల బంగారు మంగళసూత్రం అపహరణ

ఆర్.పి.ఎఫ్. సిఐ.నాగేశ్వరరావు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** రైల్లో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు మంగళ సూత్రం దొంగతనం అయినట్లు ధర్మవరం ఆర్పిఎఫ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా మంత్రాలయంలో నివసిస్తున్న భారత నౌకాదళంలో విధులు నిర్వర్తిస్తున్న కుమ్మర గోవిందు, వారి భార్య సంధ్య కలిసి షిరిడి సాయిబాబా దర్శనం కోసం వెళ్లారు. ఆ తర్వాత సెప్టెంబర్ 15వ తేదీన కోపర్గావ్ రైల్వే స్టేషన్ చేరుకొని తెల్లవారుజామున రైలు నెంబర్ 12628 కర్ణాటక ఎక్స్ప్రెస్ లో బయలుదేరారు. ప్రయాణ సమయంలో వారు వేరువేరుగా ప్రయాణించారు. తదుపరి భార్య ప్రయాణిస్తున్న లేడీస్ కోచ్కు భర్త వెళ్లారు. అక్కడే భార్యతో కలిసి భోజనం చేశారు. భోజనం పూర్తి అయ్యాక ఆ ఘటనకు సంబంధించి అనుమానితురాలిగా గుర్తించబడిన ఓ మహిళా ప్రయాణికురాలు చిక్కి వంటి ప్రసాదాన్ని భార్యాభర్తలకు ఇచ్చారు. తిన్న తర్వాత వారు నిద్రలోకి జారుకున్నారు. తదుపరి మెలకువ వచ్చిన భర్త ,భార్య అపస్మారక స్థితిలో ఉన్నట్లు గుర్తించి, లేపడం జరిగింది. తదుపరి ధర్మవరం రైల్వే స్టేషన్ దిగి జరిగిన విషయాన్ని ధర్మవరం ఆర్పిఎఫ్ సిఐ నాగేశ్వరరావుకు వివరించారు. సుమారు 50 గ్రాముల గురువు గల మంగళసూత్రం దొంగతనం అయిందని వారు ఫిర్యాదు చేశారు. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి ఆర్పిఎఫ్, జిఆర్పి సిబ్బంది తరలించారు. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన తర్వాత సెప్టెంబర్ 16వ తేదీ ఆర్ పి ఎస్ రైల్వే స్టేషన్లో హాజరై గొలుసు దొంగతనం కావడం జరిగిందని తెలుపుతూ ఫిర్యాదు చేశారు. తదుపరి ఆర్పిఎఫ్ పోలీసులు ఈ కేసును సీరియస్గా తీసుకొని సోలాపూర్ నుంచి దొంగతనం చేసే మహిళల ఫోటోలను తెప్పించి బాధితురాలికి తెలుపగా, బాధితురాలు ఫోటోను గుర్తించింది. దీంతో త్వరలోనే దొంగతనం చేసిన మహిళను పట్టుకుంటామని తెలిపారు. ఇటీవలే దొంగతనం చేసిన ఈ మహిళ పలు పాత కేసుల్లో నమోదయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ షణ్ముఖ రెడ్డి, కానిస్టేబుల్ ప్రగతి తదితరులు కలరు.

## కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా సుందరేశ్వరరావు





**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కే. సుందరేశ్వరరావు బాధ్యతలను స్వీకరించారు. వీరు కడప ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వర్తిస్తూ పదోన్నతిగా ధర్మవరం కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ప్రిన్సిపాల్ గా బదిలీగా వచ్చారు. అనంతరం కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ సుందరేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల విద్య ప్రమాణాల పెంపుకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి విద్యార్థుల సమగ్ర వికాశానికి తాను కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ చేసిన బిజెపి నాయకులు

విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తాం -- హరీష్ బాబు



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త** :-దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్, ఇచ్చిన సూచనల మేరకు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గురువారం ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ధర్మవరం పట్టణంలోని గుట్ట కిందపల్లి వద్ద ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని హరీష్ బాబు సందర్శించి అక్కడ ఇంటర్, డిప్లమా చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. అనంతరం దుర్గా నగర్ వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని సందర్శించి, అక్కడ 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని కేవలం వేడుకలకు పరిమితం చేయకుండా, ఆయన స్ఫూర్తితో విద్యార్థులకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, సూచించారని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు విద్యార్థుల విద్యాభ్యాసానికి కొంతమేర తోడ్పడాలనే ఉద్దేశంతో హాస్టళ్లలో నోట్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్ష అని హరీష్ బాబు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులకు, ధర్మవరం ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని హరీష్ బాబు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ప్రకాష్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, కుంచుపు నారప్ప, వేణు, అక్కులప్ప, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

# తిక్కస్వామి నగర్‌లో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన మంత్రి





**ధర్మవరం సెప్టెంబర్ 17 సీమవార్త :** ధర్మవరం పట్టణంలో హిందూ స్మశాన వాటికకు స్థల కొరత కారణంగా ప్రజలు శవసంస్కారాల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల కు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ , వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా ధర్మవరం పట్టణంలోని తిక్కస్వామి నగర్ వద్ద ధర్మవరం మున్సిపల్ ఐడీఎస్ఎంటీ పరిధిలో ఉన్న స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యతో కలిసి మంత్రి సత్యకుమార్ యాదవ్ పరిశీలించారు. హిందూ స్మశాన వాటికకు తగిన స్థలం లేకపోవడంతో పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గతంలో మలినేనిపల్లి ప్రాంతంలోని డంప్‌యార్డ్ వద్ద స్మశాన వాటిక ఏర్పాటుకు స్థల పరిశీలన చేపట్టారు. అయితే పట్టణ ప్రజల రాకపోకలకు దూరంగా ఉండటం, ప్రజలకు అవసరమైన అందుబాటు మరియు సౌకర్యాల పరంగా అనుకూలంగా ఉండకపోవచ్చనే అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలోనే పట్టణ ప్రజలకు మరింత అందుబాటులో ఉండే ప్రాంతంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అవకాశం ఉన్న ఐడీఎస్ఎంటీ స్థలాన్ని మంత్రి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, రాకపోకలకు అనుకూలత, భవిష్యత్ అవసరాలు, స్మశాన వాటిక ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఉన్న అవకాశాలను మంత్రి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ప్రతిపాదనలను సమగ్రంగా సిద్ధం చేసి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (డీఎంఏ) వారికి పంపించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని, అవసరమైన అనుమతులు తదుపరి చర్యలను వేగవంతం చేసి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రజలకు అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో భాగంగా హిందూ స్మశాన వాటిక ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో శవసంస్కారాలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ స్థల పరిశీలన చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. గతంలో పరిశీలించిన స్థలంలోని ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక చెరువ చూపుతున్నామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ - వెంకటరమణయ్య



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** పట్టణంలోని సిద్దయ్యగుట్ట, ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న అన్న క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టిఫ్ఫెన్ పదార్థాలను వారు రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆకలి కొన్న వారికి తప్పకుండా ఐదు రూపాయలకే టిఫిన్ కూడా అందించాలని తెలిపారు. ఈ అన్న క్యాంటీన్లు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పేద ప్రజలు కూడా ఉదయము టిఫిన్, మధ్యాహ్నము రాత్రి భోజనము కేవలం ఐదు రూపాయలు కే లభిస్తుందని తెలిపారు.

## బ్లాక్ బెల్ట్ సాధించిన క్రీడాకారులకు ప్రశాంశ పత్రాలు అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్




**ధర్మవరం సెప్టెంబర్ 17 సీమవార్త :** మల్టీ స్టార్ బుడోకాన్ కరాటే అకాడమీ ధర్మవరం కరాటే మాస్టర్ ఎస్.ఇనాయత్ భాషా ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.జీవి ఈ జెడ్పిజిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ కళాజ్యోతి సర్కిల్ లో ఉన్నటువంటి స్కూల్లో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి జీవి ఈ జెడ్పి జిహెచ్ఎస్ గర్ల్స్ హై స్కూల్ పి.డి స్వరూప ,సంద జగన్నాథం ఈ కరాటే శిక్షణ పట్ల కరాటే మాస్టర్ ఇనాయత్ భాషాను అభినందించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను కరాటే విద్యార్థులు అందుకున్న రూ. అనంతరం పిడి స్వరూప, జగన్నాథం మాట్లాడుతూ చదువులతోపాటు క్రీడల్లో కూడా ముందుండి మీ ఆరోగ్యాన్ని ఆత్మస్ ధైర్యాన్ని పెంపొందించుకునే విధంగా ఈ క్రీడా రంగంలో ఉండడం వలన మీకు ఉజ్జలమైన భవిష్యత్తు తోడ్పడుతుందని తెలిపారు. అలానే స్పోర్ట్స్ కోటా కింద 3 శాతము రిజర్వేషన్ ఉద్యోగుల పట్ల కూడా సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే జూడో ఇలాంటి క్రీడలను నేర్చుకోవాలని తెలిపారు. అలానే ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలపై జరుగుతున్నటువంటి అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ కరాటే క్రీడను నేర్చుకొని మీ సెల్ఫ్ కాన్ఫిడెంట్ సెల్ఫ్ డిఫెన్స్ ఇతరులకు ఏ విధమైన ఆపద సమయంలో ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులలో హెచ్ సుజిత, ఆలీ, గౌతమ్, రుద్ర, హారిణి ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ +. నవ్య శ్రీ ఏ. ఉదయ్ అండ్ కొండ. అర్చన క్రీడాకారుల తల్లిదండ్రులు కార్యక్రమంలో సంతోషం వ్యక్తం చేశారని కరాటే కోచ్ ఇనాయత్ భాషా తెలిపారు.

## ఆరోగ్య పరీక్షలపై ప్రజలకు అవగాహన




**టి సుండుపల్లె సెప్టెంబర్ 17సీమ వార్త** మండల పరిధిలోని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు ప్రజలకు ఆరోగ్య పరీక్షలపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు హెచ్‌డబ్ల్యూసీలలో ఎన్‌సీడీ స్క్రీనింగ్, బీపీ, షుగర్, గర్భిణీల గుర్తింపు, ఊబకాయం, వ్యాధి నిరోధక టీకాలు, టీబీ వ్యాధిగ్రస్తుల గుర్తింపు వంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సేవా సంకల్ప్ అభియాన్‌పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డాక్టర్ రూబీనా, ఎంపీహెచ్ఈఓ వీరనారాయణ, సూపర్‌వైజర్ సుగుణమ్మ, సీహెచ్ఓలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## డీజే మోతలతో దద్దరిల్లిన వినాయక నిమజ్జనం

-- గంగమ్మ ఒడిలోకి పార్వతీ తనయుడు



**సోమందేపల్లి సెప్టెంబర్ 17 సీమ వార్త** మండల కేంద్రంలో గురువారం వినాయక నిమజ్జనం సాంప్రదాయపద్ధంగా జరిగింది. మరి కొంతమంది వినాయక చవితిని ఎంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, అదే భక్తితో భజనలు, తప్పేట్లు, తాళమేలాలతో సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. నిమజ్జన వేడుకలు డీజే మోతలు ఆర్భాటాలతో సోమందేపల్లి మారు మ్రోగింది. వినాయక మండపాల వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాల, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం లడ్డు వేలం పాటలు నిర్వహించారు. షిరిడి నగర్ లో నిర్వహించిన లడ్డూను చిప్స్ రంగప్ప రూ "56 వేలకు, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ఉన్న వినాయకుడి లడ్డూను పూజారి ప్రసాద్ రూ" 45 వేలకు, గీతానగర్ వినాయకుడు లడ్డూను దేవాంగం రాగా క్రిష్టప్ప రూ " 43 వేలకు దక్కించుకున్నారు. ఈ సంవత్సరం పలువురు సాంప్రదాయ పద్ధతిలో వినాయక నిమజ్జనం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎక్కడ ఏ ప్రమాదం జరగకుండా విద్యుత్ శాఖ మధ్యాహ్నం 2 గంటల నుండి విద్యుత్తును నిలిపివేశారు. వాడవాడలా వెలిసిన తమ తమ వినాయకులను చెరువులోని అతికొద్ది నీళ్లలోనే వినాయకులను నిమజ్జనం చేశారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు



**టి. సుండుపల్లి సెప్టెంబర్ 17సీమ వార్త** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ సుండుపల్లి మండల అధ్యక్షుడు ఎస్.వి. రమణ గౌడ్ ఆధ్వర్యంలో సుండుపల్లి, రాయవరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు కు బ్రెడ్, యాపిల్ జ్యూస్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుండుపల్లి కేంద్రంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచ రాయుడు, రామజగదీశ్ స్వామి, మాజీ కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌చార్జి వెంకట్రామరాజు, సుబ్బరాజు, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజ, గోపాల్ రాజు, సత్యం నాయుడు, రెడ్డయ్య ఆచారి, సుధాకర్, కృష్ణ నాయక్, నాగశంకర్, ఓంకార్, సిద్దయ్య, టీడీపీ నాయకుడు బెల్లాల రమణయ్య, మాలేపాటి సురేష్ నాయుడు, చంద్రమౌళి, జనసేన నాయకులు రామా శ్రీనివాసులు, సలీం పాల్గొన్నారు. సుండుపల్లి ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ ఫర్హానా, డాక్టర్ శేఖర్ రెడ్డి, డాక్టర్ రుబీనా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన రాధాస్వామి సత్సంగంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి . ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలుగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అగళి మండలం మధుడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ రంగనాథ స్వామి మరియు కొల్లాపురదమ్మ దేవతల జలది ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ంఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ఆత్మీయతను చాటుకున్నారు.

## రాయలసీమ గళం ఢిల్లీకి.. బీజేపీ జాతీయ ప్రతినిధికి రఫ్ వినతి



**తాడిపత్రి , సెప్టెంబర్ 17 సీమ వార్త:** రాయలసీమ ఉనికి, భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ (రఫ్) నేతలు బీజేపీ జాతీయ మీడియా స్పోక్స్ పర్సన్ కనుమూరు రవి చంద్రారెడ్డిని గురువారం అనంతపురం అలెగ్జాండర్ హోటల్ లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా రాయలసీమకు ఒక భరోసా ఇవ్వాలని, రాయలసీమ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను పూర్తి చేయడం, రాయలసీమలో వెనుకబడిన జిల్లాలకు పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, సాగునీటి సమస్యను పరిష్కరించలని స్పందించిన రవి చంద్రారెడ్డి తప్పకుండా కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు రఫ్ నేతలు తెలిపారు.

## తాడేపల్లి లో...సజ్జల తో నీలే భేటీ

... సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ ఐన...గోరంట్ల నీలే రంగారెడ్డి.

**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త** తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలు, నియోజకవర్గంలోని పలు అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తో చర్చించడం జరిగింది.నా కోసం సుమారు 15 నిమిషాల సమయం కేటాయించి, సమస్యలను ఓపికగా విని, వాటిపై చర్చించిన సజ్జల రామకృష్ణారెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు.



## వెలిగల్లు రిజర్వాయర్ నుండి పాపాగ్ని నదికి కొంత నీటిని వదలాలి

ప్రభుత్వం పశుగ్రాసం సరఫరా చేయాలి

ప్రభుత్వం పండ్లతోటలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె, సెప్టెంబర్ 17, సీమవార్త :** పులివెందుల నియోజకవర్గం లోని చక్రాయపేట, వేంపల్లి మండలాలకు చెందిన అనేక గ్రామాలలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే వెలిగల్లు రిజర్వాయర్ నుంచి పాపాగ్ని నదికి కొంత నీటిని విడుదల చేసి ప్రజలను ఆదుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం తులసి రెడ్డి వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పాపాగ్ని నదిలో నీరు ప్రవహించనందువల్ల పాపాగ్ని నదీ గర్భంలో జలమట్టం కుంచించుకుపోయిందని, తాగునీటి కోసం, సాగునీటి కోసం వేసిన ఇన్ఫిల్ట్రేషన్ బావులు ఎండిపోయాయని, సాగునీటి సమస్యతో పాటు త్రాగునీటి సమస్య కూడా ఉత్పన్నమైందని,పశువులకు కూడా నీరు లభించక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో అన్నమయ్య జిల్లా,రాయచోటి నియోజకవర్గం, గాలివీడు మండలం వెలిగల్లు గ్రామ సమీపంలో పాపాగ్ని నది మీద 4.64 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన వెలిగల్లు రిజర్వాయర్ నుండి కొంత నీటిని దిగువన పాపాగ్ని నదికి వదలడమే ఏకైక పరిష్కార మార్గం అని తులసి రెడ్డి అన్నారు. ప్రస్తుతం వెలుగల్లు రిజర్వాయర్ లో 3 టీఎంసీల నీరు నిల్వ ఉందని తులసి రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము కడప,అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. కడప జిల్లాతో పాటు రాష్ట్రంలో అనేక చోట్ల వర్షాభావ పరిస్థితుల వల్ల పశుగ్రాసం కొరత ఏర్పడిందని,అటు పచ్చిమేత లేక,ఇటు ఎండు మేత లేక పశువులు ఆకలితో అల్లాడుతున్నాయని, బక్క చిక్కిపోయాయని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పశుగ్రాసం సరఫరా చేసే ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి కోరారు. రాయలసీమతో పాటు రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో తీవ్ర వర్షాభావం వల్ల భూగర్భ జలమట్టం అడుగంటిపోయి,బోర్లు ఎండిపోయి మామిడి, చీనీ తదితర పండ్లతోటలు ఎండిపోతున్నాయని, ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసి పండ్లతోటలు ఎండిపోకుండా కాపాడాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,పులివెందుల నియోజకవర్గం సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభి వృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**టి.సుండుపల్లి సెప్టెంబర్ 17సీమ వార్త** పెద్దినేనికాలవ గ్రామపంచాయతీ బెస్తపల్లిలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధులతో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను జనసేన సీనియర్ నేత రామా శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక జనసేన నేత షేక్ ఖాదర్ వలీ నేతృత్వంలో చేపట్టిన ఈ పనులకు రాజంపేట పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త ఎల్లటూరు శ్రీనివాసరాజు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో షేక్ సలీం, మంగిరి రమణయ్య, కొండూరు సుబ్బరామరాజు, బెస్తల ఓబులయ్య, నాయుడు మధు, సుధీర్ నాయుడు, శ్రీనివాస్ నాయుడు, శ్రీరామ్, హజరత్ భాష తదితరులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీలకు మండల విద్యార్థి ఎంపిక

**టి సుండుపల్లి సెప్టెంబర్ 17సీమ వార్త** సుండుపల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నాగచైతన్య జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన నాగచైతన్య, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక కావడం పాఠశాలతో పాటు మండలానికి గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షాకిరా బేగం అన్నారు.ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగే సన్నాహక శిబిరంలో నాగచైతన్య పాల్గొననున్నాడు. ఈనెల 27 నుంచి మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయురాలు షాకిరా బేగం, పీడీ రాధారాణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.



## భగవాన్ విశ్వకర్మ విశ్వానికి మొదటి ఆర్కిటిక్

ఆర్డీవో రామ భూపాల్ రెడ్డి



**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** భగవాన్ విశ్వకర్మ విశ్వానికి మొదట ఆర్కిటిక్ అని, దేవతలకు అవసరమైన దివ్య ఆయుధాలను సమకూర్చిన మహనీయుడు అని ఆర్డిఓ రామా భూపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి ఆడిబోతోపాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆడివో మాట్లాడుతూ నేటి నేటి ఆర్కిటికులు చేతివృత్తుల వారందరికీ ఆయన ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. కంసలి తదితర విశ్వకర్మ వృత్తుల వారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో విశేష సేవలు అందిస్తూ సమాజానికి వెన్నెముక నిలుస్తున్నారని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఖతిజూన్ కుప్రా, నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు,



**తాడిమర్రి సెప్టెంబర్ 17 (సీమ వార్త)**మండల వ్యాప్తంగా గురువారం దేశ ప్రధాని నరేంద్ర మోడి 76వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాడితోట గ్రామంలో మండల అధ్యక్షులు దేవర రామ్మోహన్ స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధానినరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి పతంలో దూసుకుపోతోందని దేశ ప్రజలు మోడి నాయకత్వంపై ఎంతో నమ్మకంవిశ్వాసంతో ఉన్నారని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోడీ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.దేశ సమైక్యత సార్వభౌమాధిపత్యం కోసం కృషి చేస్తున్నప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజల ఆశీస్సులతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని ప్రజాసేవకు అంకితమై భారతదేశ కీర్తిని పతాక స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు గోవిందు గంగులప్ప, కుళ్లాయప్ప, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, దేవేందర్ నాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, నరసింహులు, తోపాటు పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మంచానికే పరిమిత కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అండ

కుటుంబ పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన టీడీపీ మండల ఇన్‌చార్జి రఘునాథ్‌రెడ్డి



**వేంపల్లె, సెప్టెంబర్ 17, సీమవార్త** :దీర్ఘకాలిక అనారోగ్యంతో మంచానికే పరిమితమైన కుటుంబాన్ని టీడీపీ వేంపల్లె మండల ఇన్‌చార్జి రఘునాథ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. స్థానిక రెడ్డయ్య కాలనీలోని ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను వివరించారు.వైద్యుల ధ్రువీకరణ ఆధారంగా డీఎంహెచ్‌వో ద్వారా అర్హత మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా కృషి చేస్తామని రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు మొండోడు గౌస్, మహమ్మద్, జనసేన నేత దాసరి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపట్టాలి



**మడకశిర సెప్టెంబర్ 17 సీమ వార్త** భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం మధుడి గ్రామంలో నిర్వహించిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ రంగనాథ స్వామి కొల్లాపురమ్మ ,దేవతల జలది ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ఆత్మీయతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పే స్వామి, ప్రభుత్వ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్, యూనిట్ ఇంచార్జ్ శివన్న, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభు రాజు, సత్య సాయి జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇరిగేపల్లి శ్రీనివాస్, మాజీ మండల ఉపాధ్యక్షులు నంజుండప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పవిత్రమైన పాపాఘ్న నదిని కాపాడండి

**పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి**



**వేంపల్లె, సెప్టెంబర్ 17, సీమవార్త :** వేంపల్లి మండలంలో పాపాఘ్న నది తీర ప్రాంతాలు ఆక్రమునకు గురవుతున్నాయని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఈ నేపథ్యంలో గురువారం వేంపల్లి తాసిల్దార్ శివశంకర్ రెడ్డి ని కలిసి ఆక్రమణకు గురైన పాపాఘ్న నదిని కాపాడాలని వినతిపత్రం అందించారు. పాపాగ్ని నదీ తీర ప్రాంతంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పంటలు సాగు చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. వేంపల్లి నుండి గాలివీడు వరకు , వేంపల్లి నుండి కమలాపురం వరకు పంటలు సాగు చేస్తున్నారని దీంతో పాపాఘ్న నది కుంటలా కనిపిస్తోందని ఆయన చెప్పారు. గతంలో కూడా ఈ నది ఆక్రమణకు గురైందని అప్పట్లో వరదల కారణంగా నదీ తీర ప్రాంతాలు కొట్టుకుపోయాయని అయినా కూడా తిరిగి కొందరు అక్రమార్కులు పాపాఘ్న నదిలో పైర్లు సాగు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పంటలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడం వల్ల స్వచ్ఛమైన పాపాఘ్న నది కలుషితం అవుతుందని ,అలాగే బోర్లు నదిలో ఎక్కడ అంటే అక్కడ వేయడం వల్ల భూగర్భ జలం తగ్గే ప్రమాధం ఉంధి, మోటర్ల కోసం కరెంట్ తీగలు ఎ్రు అంతా లాగారు ఆ కరెంట్ తీగలు తగిలి జంతువులు,మనుషులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంధి అని చెప్పారు. పాపాఘ్న నది ఎంతో పవిత్రమైనదని, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన చెప్పారు. సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి చర్యలు తీసుకుని పాపాగ్ని నదిని కాపాడాలన్నారు. లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందిస్తానని చెప్పారు. అయినప్పటికీ కూడా చర్యలు లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, చక్రాయపేట మండల అద్యక్షులు రామాంజనేయులురెడ్డి , వేంపల్లి మండల ఆదిక్షులు రామకృష్ణ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వేమయ్య, కిస్సాన్ సెల్ జిల్లా ఉపాద్యక్షులు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,కిస్సాన్ సెల్ నియోజకవర్గ అద్యక్షులు బద్రినాథ్, మండల నాయకులు నరేంద్ర, ఆంజనేయులు నాయక్ ,శ్యామ్ , ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# తహసిల్దార్ కార్యాలయం భేటీ చేసి రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి





**తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ: అధికారులపై ఎమ్మెల్యే భరత్ రెడ్డి ఆగ్రహం**

**ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేర్చడం ముఖ్యమంత్రి లక్ష్యం; ప్రజలకు అసౌకర్యం కలిగితే చర్యలు తప్పవు: ఎమ్మెల్యే హెచ్చరిక**

**బళ్లారి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:** పరిపాలనా యంత్రాంగ పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో, బళ్లారి నగర ఎమ్మెల్యే భరత్ రెడ్డి గురువారం ఉదయం బళ్లారి తాలూకా తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన కార్యాలయ పనితీరును పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, "అధికారులు పని చేస్తున్నారు, కానీ కొందరు మాత్రం సరిగా పనిచేయడం లేదు. అటువంటి వారు తమ పనితీరును మెరుగుపరుచుకునేలా చర్యలు తీసుకుంటాం" అని ఆయన అన్నారు. ప్రజల మధ్య ఉంటూ పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారని ఆయన గుర్తుచేశారు. "ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే చేరాలన్నది ముఖ్యమంత్రి ఆశయం. ఎన్నికల సమయంలో మనం ప్రజల ఇళ్లకు ఎలా వెళ్తామో, అలాగే అధికారులు కూడా సేవలు అందించడానికి ప్రజల వద్దకు వెళ్లాలి" అని ఆయన పేర్కొన్నారు. తాలూకా కార్యాలయంలో వృద్ధాప్య, వితంతు పింఛన్లతో సహా వివిధ పింఛన్ల పంపిణీలో జాప్యం జరుగుతోందన్న ఫిర్యాదులు అందాయి. ఈ సమస్యలు మరియు సర్వర్ లోపాలపై అధికారులతో సమీక్ష జరిపిన ఆయన, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఇకపై నేను ప్రతి రెండు రోజులకోసారి తాలూకా కార్యాలయాన్ని సందర్శిస్తాను. తాలూకా కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లోని అధికారుల పనితీరును కూడా పరిశీలిస్తాను" అని ఆయన తెలిపారు. "అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేయాలి. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అధికారులపై సస్పెన్షన్‌తో సహా కఠిన చర్యలు తీసుకోవడానికి నేను వెనుకాడను" అని భరత్ రెడ్డి హెచ్చరించారు. జనార్దన రెడ్డి వ్యాఖ్యలకు భరత్ రెడ్డి కౌంటర్ ఇదే సమయంలో, మాజీ మంత్రి జనార్ధన రెడ్డి చేసిన వ్యాఖ్యలకు భరత్ రెడ్డి భగవద్గీతలోని శ్లోకాన్ని ఉటంకిస్తూ ఘాటుగా స్పందించారు. "యుద్ధానికి ముందే యుద్ధం గురించి మాట్లాడకూడదు, అలాగే యుద్ధ వ్యూహాలను ముందుగానే చర్చించకూడదు. యుద్ధ రంగంలోనే ఎవరు పిరికివారో స్పష్టమవుతుంది" అని ఆయన అన్నారు. 2028 ఎన్నికలే సమాధానం చెప్పే సమయమని, ప్రజలే స్వయంగా నిర్ణయం తీసుకుని తీర్పు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. "2028లో పోరాట సమయం వచ్చినప్పుడు మేము సమాధానం ఇస్తాము. అప్పుడు జనార్దన రెడ్డికి ప్రజలే స్వయంగా సమాధానం చెబుతారు. ఎన్ని మాటలు చెప్పినా సమాధానం ఒక్కటే---ఆ సమాధానం నేరుగా ప్రజల నుండే వస్తుంది," అని ఆయన పేర్కొన్నారు. ప్రజల మనసులను గెలుచుకోవడమే తన లక్ష్యమని, అంతిమ నిర్ణయం ప్రజలదేనని ఆయన స్పష్టం చేశారు. బళ్లారి అభివృద్ధిపై మాత్రమే దృష్టి సారిస్తానని, ఇతర విషయాల గురించి మాట్లాడనని ఆయన నొక్కి చెప్పారు. వాల్మీకి విగ్రహం ఘన ఆవిష్కరణ బళ్లారిలో వాల్మీకి విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించేందుకు ప్రణాళికలు ఉన్నట్లు భరత్ రెడ్డి ప్రకటించారు. శాసనసభ సమావేశాల సమయంలో ఈ కార్యక్రమ తేదీని ఖరారు చేస్తామని ఆయన తెలిపారు. "బళ్లారి అభివృద్ధియే మా ఏకైక లక్ష్యం. గత కొన్నేళ్లుగా ఇక్కడ పట్టణాభివృద్ధి జరగలేదు." "ఇకపై మీరు అభివృద్ధి చెందిన బళ్లారి నగరాన్ని చూస్తారు," అని ఎమ్మెల్యే భరత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రేఖ పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కూటమి నాయకుల ఆధ్వర్యంలో దీపాల వెలుగులు.....



**నంబులపూలకుంట:సెప్టెంబర్ 17 (సీమవార్త):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్.పి. కుంట మండల కేంద్రంలో కూటమి నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలను కూటమి నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలు, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టిన పలు కార్యక్రమాలను నాయకులు ప్రస్తావించారు.మోదీని యుగకర్తగా, దార్శనికుడిగా, రాజకీయ వ్యూహకర్తగా, అచంచల విశ్వాసంతో ముందుకు సాగిన నాయకుడిగా కూటమి నాయకులు కొనియాడారు. భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనా వేసి, వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ దేశాన్ని సరికొత్త దిశలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే క్లిష్ట పరిస్థితుల్లోనూ పట్టువదలని సంకల్పంతో పనిచేస్తూ, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో సాధించిన విజయాలు కేవలం రాజకీయ విజయాలుగా కాకుండా, దేశ రాజకీయ చరిత్రలో పలు కీలక మైలురాళ్లుగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. "ఆయన సాధించిన విజయాలు కేవలం గెలుపు మాత్రమే కాదు.. దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మైలురాళ్లు. ప్రజా సేవను జీవిత ధ్యేయంగా మలుచుకున్న నరేంద్ర మోదీకి ప్రతి ఒక్కరూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలి" అని అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలో దీపాలు వెలిగించారు. దేశం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సంక్షేమం కోసం మోదీ నాయకత్వంలో మరిన్ని కార్యక్రమాలు కొనసాగాలని కూటమి నాయకులు ఆకాంక్షించారు.oooకార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, మండల క్లస్టర్ ఇన్చార్జి దండే రవి, మౌలా, రామాంజనేయులు, దండోరా రెడ్డప్ప, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లెలో అభివృద్ధి చెందాలంటే ఒక కూటమి ప్రభుత్వానికే సాధ్యం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ సెప్టెంబర్ 17 సీమా వార్త** గుత్తి మండలం మాముడూరు గ్రామం నుంచి ఎన్ హెచ్ 44 వరకు 2కోట్ల 38లక్షల రూపాయలతో బి టి రోడ్డుకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం హాజరయ్యారుముందుగా ఎమ్మెల్యే కి మాముడూరు గ్రామ ప్రజల ఘన స్వాగతం పలికారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చెందాలి అంటే ఒక కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు మండలం మాముడూరు నుంచి ఎన్ హెచ్ 44 వరకు 2 కోట్ల 38 లక్షల రూపాయలతో బి టి రోడ్డుకు భూమి పూజ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని అదేవిధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టామని ఇక ముందు కూడా అభివృద్ధి పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుత్తి మండల మరియు పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 25 ఏళ్ళు మోడీ ప్రయాణం లో... అగ్రగామి గా దేశం

**.... గోరంట్లలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు... హాజరైన కూటమి నేతలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త** ప్రధానమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ 76 వ పుట్టినరోజు సందర్భంగా గోరంట్ల పట్టణం లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అదే విధంగా అన్నదాన కార్యక్రమం చేసి ప్రధాన మంత్రి పుట్టినరోజు మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకుడు పాల్గొని వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు 13 సంవత్సరాల ముఖ్యమంత్రిగా 12 సంవత్సరాలు ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలుగా నిర్విగంగా రాజ్యాధికారంలో కొనసాగుతూ మన దేశాన్ని ప్రపంచ దేశాలకు అగ్రగామిగా నిలిచిన దేశంలో అనేక సంస్కరణలను నేరుగా ప్రజలకు అందేలా ఇచ్చిన ఘనత మన విశ్వం గురువు నరేంద్ర మోడీ గారికి చెందుతుందని ఆయన గురించి కొనియాడారు పాల్గొన్న వారు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి జనసేన మండల కన్వీనర్ సంతోష్ బిజెపి సీనియర్ నాయకులు మేదర శ్రీనివాసులు శంకర్ రెడ్డి నాగరాజ్ యాదవ్, వెంకటా చలము షబ్బీర్ భాష టిడిపి నాయకులు హస్తకళ డైరెక్టర్ సోమశేఖరు,నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి మాజీ ఎంపీపీ విద్యాధరణి పసుపులేటి శ్రీనివాసులు బెల్లాల చెరువు చంద్ర గిరిధర్ గౌడ్ వడల్ చంద్ర రెడ్డి, అజంతుల్లా వెంకటేష్ గాజుల రమేష్ సి ఆర్ రెడ్డి జనసేన జిల్లా కార్యదర్శి సురేష్ బిజెపి నాయకులు శంకర్ అశోక్ గంగాధర్, లక్ష్మిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, హేమంత్, కొర్రు ఆంజనేయులు, నగేష్, లక్ష్మీదేవి, రామాంజనమ్మ, శాంతమ్మ, అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కూటమి నాయకుల ఆధ్వర్యంలో దీపాల వెలుగులు.....



**నంబులపూలకుంట:సెప్టెంబర్ 17 (సీమవార్త):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్.పి. కుంట మండల కేంద్రంలో కూటమి నాయకులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ దీపాలు వెలిగించి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దేశ అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలను కూటమి నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఆయన అందించిన సేవలు, దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చేపట్టిన పలు కార్యక్రమాలను నాయకులు ప్రస్తావించారు.మోదీని యుగకర్తగా, దార్శనికుడిగా, రాజకీయ వ్యూహకర్తగా, అచంచల విశ్వాసంతో ముందుకు సాగిన నాయకుడిగా కూటమి నాయకులు కొనియాడారు. భవిష్యత్తు అవసరాలను ముందుగానే అంచనా వేసి, వాటికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తూ దేశాన్ని సరికొత్త దిశలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు.అలాగే క్లిష్ట పరిస్థితుల్లోనూ పట్టువదలని సంకల్పంతో పనిచేస్తూ, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో సాధించిన విజయాలు కేవలం రాజకీయ విజయాలుగా కాకుండా, దేశ రాజకీయ చరిత్రలో పలు కీలక మైలురాళ్లుగా నిలిచాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. "ఆయన సాధించిన విజయాలు కేవలం గెలుపు మాత్రమే కాదు.. దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మైలురాళ్లు. ప్రజా సేవను జీవిత ధ్యేయంగా మలుచుకున్న నరేంద్ర మోదీకి ప్రతి ఒక్కరూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలి" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ మండల కేంద్రంలో దీపాలు వెలిగించారు. దేశం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల సంక్షేమం కోసం మోదీ నాయకత్వంలో మరిన్ని కార్యక్రమాలు కొనసాగాలని కూటమి నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, మండల క్లస్టర్ ఇన్చార్జి దండే రవి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కచేటి రామ్మోహన్ మౌలా, రామాంజనేయులు, దండోరా రెడ్డప్ప, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీమ వార్త

## మోడీ కి పల్లె ప్రజల ఆశీర్వాదం.

... టిడిపి నేత రోహిత్ ఆధ్వర్యంలో గౌనివారిపల్లెలో వేడుకలు.



**గోరంట్ల సెప్టెంబర్ 17 సీమ వార్త.** భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల మండలంలోని గౌని వారి పల్లి గ్రామంలో టిడిపి యువ నాయకులు రోహిత్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్ ఆశీర్వాద్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు మోడీ 25 ఏళ్ల సేవలకు కృతజ్ఞతగా ఆశీర్వాద దీపం వెలిగించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## హెుసగుడ్డం గ్రామంలో శుద్ధ జల కేంద్రం

...ఆర్‌డీటీ వారి సహాయంతో, ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసుల సహకారంతో ఏర్పాటు



**డీ హిరేహాల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** హెుసగుడ్డం గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఆర్‌డీటీ వారి సహాయంతో, రాయదుర్గం శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులు సహకారంతో గ్రామంలో శుద్ధ జల ( ఆర్‌వో ప్లాంట్) కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీంతో గ్రామ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వచ్చింది. శుద్ధ జల కేంద్రం ఏర్పాటు చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను గుర్తించి ఈ సౌకర్యాన్ని కల్పించిన ఆర్‌డీటీ వారికి, శాసన సభ్యులు కాలువ శ్రీనివాసులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**గుంతకల్ సెప్టెంబర్ 17 సీమా వార్త** గుంతకల్ పట్టణంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గుంతకల్ మండల ఇన్‌చార్జ్ శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ గారు చేస్తున్న కృషిని కొనియాడారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో ఘనంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**పులివెందుల సెప్టెంబర్ 17 (సీమ వార్త):** పులివెందుల పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ వద్ద భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు దేశ ప్రజాసేవలో ముఖ్య మంత్రిగా, ప్రధానమంత్రిగా 25 సంవత్సరాల ప్రజా నాయకత్వాన్ని పూర్తి చేసుకొని, 76వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించాయి. ఈ సందర్భంగా "ఆశీర్వాద దీపం" కార్యక్రమంలో భాగంగా వందలాది దీపాలను వెలిగించి, దేశాభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విశ్వ నాయకుడు శ్రీ నరేంద్ర మోదీ గారికి ఆ భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దేశం అభివృద్ధి, సుశాసనం, సేవా భావం మరియు వికసిత్ భారత్ లక్ష్య సాధనకు మోదీ గారి నాయకత్వం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగాల శశి భూషణ్ రెడ్డి, కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, బీజేపీ పులివెందుల మండల అధ్యక్షుడు వై. నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీరాములు, రాజశేఖర్, లక్ష్మయ్య, తిరుపాల్ రెడ్డి , విజయలక్ష్మి, రక్షిత్ చౌదరి అనిల్ కుమార్ , యుగంధర్ ,తరుణ్, దకతదితర నాయకులు, బీజేపీ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా గణపతి నిమజ్జనం







రెండేళ్లుగా గణపతి నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

రెండు భారీ క్రేన్లు.. పటిష్ట పోలీసు బందోబస్తు.. ప్రశాంతంగా గణపతి నిమజ్జనం

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గణపతి నిమజ్జనం నిర్వహిస్తున్నాం -- హరీష్ బాబు

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 17 సీమవార్త :--** ధర్మవరం పట్టణంలో గురువారం నిర్వహించిన గణపతి నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణేశ విగ్రహాలను వేలాది మంది భక్తులు భక్తి భావంతో ఊరేగింపుగా తీసుకువచ్చి నిమజ్జనం కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణపతి నిమజ్జనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నిమజ్జనం కార్యక్రమం సురక్షితంగా, ప్రశాంతంగా జరిగేలా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సూచనలు, ఆదేశాల మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,... మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు గత రెండు సంవత్సరాలుగా ధర్మవరం పట్టణంలో గణపతి నిమజ్జన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా చేపడుతున్నామని తెలిపారు. భక్తులు తమ గణేశ విగ్రహాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సురక్షితంగా నిమజ్జనం చేసుకునేలా ఈసారి కూడా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. నిమజ్జనం సౌకర్యార్థం చెరువు వద్ద రెండు భారీ క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు, పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన వీధులు, నిమజ్జన మార్గాలు, చెరువు పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు, విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించి అమలు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం సాధించి అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని హరీష్ బాబు తెలిపారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టినట్లు చెప్పారు. గణపతి నవరాత్రుల సందర్భంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాలు నిమజ్జనంతో ప్రశాంతంగా ముగియడం సంతోషకరమని హరీష్ బాబు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో, శాంతియుత వాతావరణంలో పండుగను నిర్వహించడం అభినందనీయమన్నారు. గణపతి నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన భక్తులకు, ప్రజలకు, పోలీసు శాఖ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి హరీష్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో అధికారులు, పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు.

## కృష్ణమాచారి నేత్రదానంతో ఇద్దరు అంధులకు వెలుగు



**పులివెందుల, సెప్టెంబర్ 17 (సీమ వార్త):** పులివెందుల పట్టణంలోని ఈడిగ బజార్‌కు చెందిన స్వర్ణకారుల కార్మికుడు కమ్మర కృష్ణమాచారి (60) మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు. మృతుని భార్య గోవిందమ్మ, కుమారులు గురు లోకేష్ ఆచారి, భాస్కర్ ఆచారి, కోడళ్ళు సాయి తేజేశ్వి, తేజెశ్విని నేత్రదానానికి అంగీకరించి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు 9966509364 నంబర్‌కు సమాచారం అందించారు. వెంటనే రాజు సమన్వయంతో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ మృతుని నివాసానికి చేరుకుని పార్థివ దేహం నుండి రెండు కార్నియాలను సేకరించారు. అనంతరం వాటిని హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రాలయానికి పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, మరణానంతరం కూడా నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని కుటుంబ సభ్యులకు తమ అభిప్రాయాన్ని ముందుగానే తెలియజేయాలని సూచించారు. నేత్రదానం సమాజానికి అత్యంత గొప్ప దానమని పేర్కొన్నారు. నేత్రదానం చేసిన కృష్ణమాచారి కుటుంబ సభ్యులను స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం, స్వర్ణకారుల సంఘం మరియు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ నిర్ణయం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## మోదీ జన్మదినం సందర్భంగా జ్యోతి వెలిగింపు




**డి.హీరేహాల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం జ్యోతిని వెలిగించారు. మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఎం. వన్నూరుస్వామి, డి.హీరేహాల్ మండల మాజీ ఎంపీపీ ఎం. పవిత్ర కుటుంబ సభ్యులు పాల్గొని జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సాగునీటి ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి

- కడప ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్






**పులివెందుల సెప్టెంబర్ 17 (సీమ వార్త):** రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణ పరిధిలోని వైయస్సార్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా వర్ష పరిస్థితుల కారణంగా రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్న కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. వైసిపి అధినేత జగన్ ప్రభుత్వ హయాంలో రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులకు నీరు సమృద్ధిగా నింపామన్నారు. ఎల్ ని నో ప్రభావం వల్ల రైతుల పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆయన మరోసారి డిమాండ్ చేశారు.

## ఎల్‌నినో ప్రభావిత,హైరిస్క్ ప్రాంతాల్లో ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ మురళీమోహన్ రెడ్డి విస్తృత పర్యటన



**పులివెందుల సెప్టెంబర్ 17 (సీమ వార్త)** ఎల్‌నినో ప్రభావిత,హైరిస్క్ ప్రాంతాల్లో రైతులకు సాగునీటి పొదుపు, పంటల సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ఏపీఎంఐపీ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ సిరిగిరెడ్డి మురళీమోహన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. వేముల మండలంలోని నల్లచెరువుపల్లి,కొండ్రెడ్డిపల్లి,నారేపల్లి తదితర గ్రామాలతో పాటు తొండూరు మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం ఉదయం పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని వివిధ పంట పొలాలను పరిశీలించిన ఆయన,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి సాగునీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సూక్ష్మ సేద్యం,డ్రిప్ పరికరాల వినియోగం ద్వారా తక్కువ నీటితో పంటలకు అవసరమైన తేమను అందించవచ్చని వివరించారు. డ్రిప్ పరికరాల పనితీరు,వినియోగ విధానం,పంటలకు కలిగే ప్రయోజనాలపై రైతులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. డ్రిప్ పరికరాలు అవసరమైన రైతులను గుర్తించి అక్కడికక్కడే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టి,వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం రైతులతో నిర్వహించిన సమావేశాల్లో మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావిత, అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో రైతులు నీటి వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. డ్రిప్ పద్ధతిలో నీటిని నేరుగా మొక్కల వేర్లకు అందించడం వల్ల నీటి వృథా తగ్గడంతో పాటు పంటలకు సమర్థవంతంగా నీరు అందుతుందని తెలిపారు. రైతులు సూక్ష్మ సేద్య పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ఏపీఎంఐపీ సిబ్బంది నాగేష్,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## కార్యకర్త నుంచి నా వరకు....మనమంతా ఒకటే..!!





-మొదటిపేజీ తరువాయి

సునీత, శ్రీరామ్ చెప్పారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం బహిరంగ సభ, కార్యకర్తల సమావేశం జరగనుందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమం మనకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంటుందన్నారు. రాప్తాడులో లోకేష్ పర్యటనకు ముందు ర్యాలీ ఉంటుందన్నారు. చెన్నేకొత్తపల్లిలో జరిగిన సమావేశంలో కూడా లోకేష్ పర్యటనగురించి చర్చించారు. చెన్నేకొత్తపల్లిలో నూతనంగా నిర్మించిన కస్తూరిబా పాఠశాల అదనపు భవనాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిటాల సునీత గారు ఈ నెల 22వ తేదీన నారా లోకేష్ గారు ఈ భవనాలను ప్రారంభిస్తారన్నారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుండి మా వరకు అందరూ ఒకటే.. అందరం సమానమేనని. పార్టీ కార్యక్రమం అనేది ప్రతి ఒక్కరి సొంత కార్యక్రమం అన్నారు. నాయకులు, క్రియాశీలక కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకొని, గ్రామాలలోని ప్రతి ఒక్క కిందిస్థాయి కార్యకర్తలను, అభిమానులను ఈ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. సమావేశం అనంతరం పరిటాల శ్రీరామ్ క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మంత్రి లోకేష్ పర్యటన సందర్భంగా నిర్వహించబోయే ర్యాలీ రూట్ మ్యాప్, సభాస్థలి, భోజన, విగ్రహాల ఏర్పాటు ప్రాంతాన్ని ఆయన క్షుణ్ణంగా చూశారు. సభకు వచ్చే వేలాది మంది ప్రజలు, కార్యకర్తలకు ఇబ్బంది కలగకుండా భోజన వసతులు, తాగునీరు మరియు వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై నాయకులకు, కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత రాప్తాడు మండల కేంద్రానికి చెందిన చెడిపోతుల వెంకటేష్ గత వారంలో అనారోగ్యానికి గురై మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం రాప్తాడులోని 'అన్న క్యాంటీన్'ను సందర్శించారు. ఇక్కడ భోజన నాణ్యతపై ఆరా తీశారు. ఈ క్యాంటీన్ ఏర్పాటు వలన ఎంత వరకు ప్రయోజనం ఉందన్నది తెలుసుకున్నారు. భోజనం నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

## ఐదు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన కీసర సీఐ, ఎస్సై

**మేడ్చల్** బుధవారం రాత్రి కీసర చెరువు దగ్గర ఛేజింగ్ జరిగింది. ఎస్సై పరుగులు తీస్తుండగా ఏసీబీ టీం వెంటపడింది. సినీమా ఫక్కిలో సీన్ జరిగింది. ఎమైయిందో అంటు స్థానికులు ఆశ్చర్యపోయారు కీసర ఎస్ఐ, సీఐ . ఐదు లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా వచ్చిన ఏసీబీ అధికారులను చూసి ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి పరుగులు తీసాడు. ఏసీబీ ఛేజింగ్ చేసి పట్టుకుంది. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు ముప్పు తిప్పలు పెట్టారు. రేషన్ బియ్యం కేసులో నిందితుల నుండి గత కొంతకాలంగా లంచం డిమాండ్ చేసి నిందితులతో ఇన్స్పెక్టర్ అంజనేయులు పని చేయించుకుంటున్నాడు. కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్డ్రింక్స్ తీసుకురావాలని సీఐ వేధింపులకు గురిచేయడంతో బాధితులు వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. చిరవకు సర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో వున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి లంచం తీసుకుంటుండగా ఏసీబీ పట్టుకుంది.

## 11 రూపాయిల ఐవీసెట్ 235

**ముంబై :** రూ. 11 విలువైన ఐవీ సెట్‌ను రూ. 325కి విక్రయిస్తూ దాదాపు 2,800 శాతానికి పైగా లాభం దండుకోవడం.. రూ. 6.75ల సిరంజిలను రూ. 57.20కి విక్రయిస్తూ 747 శాతం మార్జిన్ వేయడం.. రూ. 40 విలువైన నెబ్యులైజర్ మాస్క్‌ను ఏకంగా రూ. 715కి విక్రయించడం.. ఇవన్నీ మహారాష్ట్ర ఫుడ్ అండ్ డ్రగ్స్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలోని 'ప్రైస్ మోనిటరింగ్ రిసోర్స్ యూనిట్' (నిర్వహించిన మార్కెట్ సర్వేలో వెలుగుచూసినగ్భ్రాంతికర విషయాలు. ఆసుపత్రుల్లో చేరిన రోగుల నుంచి వైద్య పరికరాలు, కన్స్యూమబుల్స్ పేరిట ఏ స్థాయిలో లాభార్జన జరుగుతుందో ఈ నివేదిక స్పష్టం చేసింది.: హర్యానాకు చెందిన మెడిప్లస్ సంస్థ తయారు చేసిన 'మెడిఫ్యూజన్ ఐవీ సెట్' కొనుగోలు ధర రూ. 11.05 కాగా, దానికి ఓఖీఖ రూ. 325గా ముద్రించి ఏకంగా 2,841 శాతం మార్జిన్ దండుకుంటున్నారు లైఫ్‌లాంగ్ మెడిటెక్ సంస్థ తయారు చేసిన 10 ఎశ్రీ సిరంజీ కొనుగోలు ధర రూ. 6.75 కాగా, దాన్ని రోగులకు రూ. 57.20కి విక్రయిస్తున్నారు.కెన్యులా, మాస్క్‌లు: రూ. 22.50 విలువైన ఐవీ కెన్యులాను రూ. 424కి, అలాగే రూ. 45 విలువైన నెబ్యులైజర్ మాస్క్ కిట్‌ను రూ. 652కి విక్రయిస్తున్నారు.ఇతర పరికరాలు: విన్‌జో హెల్త్‌కేర్, రోమ్‌సన్, రిబ్బెల్ వంటి సంస్థలు తయారు చేసే కథేటర్లు, నీడిల్స్ కొనుగోలు ధర కంటే 10 నుంచి 19 రెట్లు ఎక్కువ ధరకు అమ్ముడుపోతున్నాయి.ఈ అడ్డగోలు దోపిడీని మహారాష్ట్ర ఎఫ్‌డీఏ కమిషనర్ తుకారామ్ ముండే తీవ్రంగా ఖండించారు. తయారీదారులు తమ ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఖర్చులు, లాభాలను కలిపిన తర్వాతే ప్రాథమిక కొనుగోలు ధర నిర్ణయమవుతుందని, దానిపై మళ్ల ఇన్ని రెట్లు ధరలు పెంచడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఆసుపత్రి అత్యవసర చికిత్సలో ఉండే రోగులకు ఈ పరికరాల ధరలపై బేరమాడే అవకాశం ఉండదని, అందుకే డ్రగ్స్ ఆర్డర్ (ఆఖఅూ) 2013 పరిధిలోకి ఈ మెడికల్ పరికరాలను తీసుకొచ్చి ధరలపై పరిమితి విధించాలని కోరుతూ కేంద్ర విలేఖర రసాయనాలు, ఫార్మాస్యూటికల్స్ శాఖ కార్యదర్శికి ఆయన లేఖ రాశారు. విధానపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలపై పడుతున్న ఈ తీవ్రమైన ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

## పీచే మూడ్ లో రెబల్ గులాబీలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమను వదిలి వెళ్లిన నాయకులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడంపై కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలకు అక్కడ పరిస్థితులు సరిపడకపోవడంతో, వారు మళ్లీ బీఆర్ఎస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జూలై 2024లో కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా కేసీఆర్‌ను తాను మోసం చేయలేనని, తనకు అన్నం పెట్టిన వ్యక్తిని

## ప్రకృతి సంపదను కాపాడే సందేశమే వినాయక నిమజ్జనం

-మట్టిలో పుట్టిన గణనాథుడు.. మట్టిలోనే ఐక్యం



**పులివెందుల సెప్టెంబర్ 17 ( సీమ వార్త):** వినాయక చవితి వచ్చిందంటే ప్రతి ఇంటా, ప్రతి వీధిలోనూ గణనాథుడి ప్రతిమలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. పూజలు, నైవేద్యాలు, భజనలు, ఉత్సవాల అనంతరం గణపతి నిమజ్జనంతో పండుగ ముగుస్తుంది. అయితే గణేశుడిని నిమజ్జనం చేయడం వెనుక ఆధ్యాత్మిక, తాత్విక సందేశం దాగి ఉంది. హిందూ సంప్రదాయంలో గణపతి ప్రతిమను సాధారణంగా మట్టితో రూపొందిస్తారు. మట్టితో తయారైన ప్రతిమకు ప్రాణప్రతిష్ఠ చేసి కొంతకాలం భక్తితో ఆరాధించిన అనంతరం తిరిగి జలంలో నిమజ్జనం చేస్తారు. మట్టిలో నుంచి రూపం పొంది.. మళ్లీ అదే ప్రకృతిలో కలిసిపోవడం ద్వారా సృష్టి, స్థితి, లయ అనే ప్రకృతి ధర్మాన్ని గుర్తుచేస్తుందని పండితులు చెబుతారు. అశాశ్వతానికి ప్రతీక: మనిషి జీవితంలో ఏదీ శాశ్వతం కాదనే సత్యాన్ని వినాయక నిమజ్జనం తెలియజేస్తుంది. ఎంతో అందంగా అలంకరించిన గణపతి విగ్రహాన్ని కొన్ని రోజులపాటు పూజించిన తర్వాత నిమజ్జనం చేయడం ద్వారా భౌతికమైన వాటిపై మమకారం తగ్గించుకుని, ఆధ్యాత్మిక విలువలను పెంచుకోవాలనే సందేశం అందుతుంది. ప్రకృతిలోనే పుట్టి.. ప్రకృతిలోనే లయం: సాంప్రదాయంగా మట్టి వినాయక ప్రతిమలను నీటిలో నిమజ్జనం చేస్తే అవి క్రమంగా కరిగి మట్టిలో కలిసిపోతాయి. ఇది ప్రకృతి చక్రంలో భాగమే. అందుకే పూర్వకాలంలో చెరువులు, కుంటలు, నదుల్లో మట్టి వినాయకులను నిమజ్జనం చేసే ఆచారం కొనసాగింది. అయితే ప్రస్తుతం రసాయనిక రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన విగ్రహాల వినియోగం పెరగడంతో పర్యావరణంపై ప్రతికూల ప్రభావం ఏర్పడుతోంది. నీటిలో కలిసే రసాయనాలు జలచరాలకు, నీటి నాణ్యతకు హాని కలిగించే అవకాశం ఉంది. దీంతో మట్టి వినాయకులను ఉపయోగించి.. పర్యావరణహితంగా నిమజ్జనం చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు. భక్తితో ఆరాధించిన గణనాథుడిని నిమజ్జనం చేయడం వీడ్కోలు కాదు.. ప్రకృతిలోకి తిరిగి పంపించే పవిత్ర ప్రక్రియ. భక్తి, తాత్వికత, ప్రకృతి పరిరక్షణను కలిపే సందేశమే వినాయక నిమజ్జనం.

## మోదీకి జన్మదిన కనుక గ....డి.హీరేహాల్‌లో జ్యోతి వెలిగింపు



**డి.హీరేహాల్ సెప్టెంబర్ 17 సీమవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని డి.హీరేహాల్ గ్రామంలో టీడీపీ నాయకులు, రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ నాగేళ్ల రాజు జ్యోతి వెలిగించి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ బాటలో..... రైతుల అడుగులు...!!

-మొదటిపేజీ తరువాయి

విత్తనాలను సిద్ధం చేసే విధానాన్ని వివరించారు. రైతులు మరియు ఎస్ హెచ్ జి సభ్యులతో జరిగిన పరస్పర, సంభాషణలో ప్రకృతి వ్యవసాయంలో వారి అనుభవాలను టీఐజీఎస్ బృందం ఆసక్తిగా తెలుసుకుంది. క్షేత్రాల్లో అమలవుతున్న వివిధ నమూనాలను ప్రత్యక్షంగా చూసి, వాటిపై తమ అనుభవాలను కూడా బృంద సభ్యులు పంచుకున్నారు. పర్యటనలో భాగంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్ సి అర్ పి లతో టీఐజీఎస్ బృందం ఆరోగ్యం, పోషకాహారం, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం మరియు కుటుంబాల పోషకాహార భద్రత వంటి అంశాలపై అవగాహన పొందారు, గ్రామస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారంపై కల్పిస్తున్న అవగాహన గురించి బృందం తెలుసుకుంది.

## నాటి పాలకుల పాపం..... గురుకుల విద్యార్థులకు శాపమైంది..!!

-మొదటిపేజీ తరువాయి



గురుకులాన్ని పరిశీలించామని, 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు దాదాపు 408 మంది విద్యార్థులు ఇక్కడ విద్యనభ్యసిస్తూ బస చేస్తున్నారనీ తెలిపారు. ఇక్కడ ఉన్న ప్రాంగణంలో చాలీచాలని గదులతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, గత 10 సంవత్సరాల క్రితం ఇక్కడికి తరలించిన ఈ హాస్టల్‌లో కనీస మౌలిక వసతులు లేవనీ, విద్యార్థులు కింద పడుకోవాల్సిన పరిస్థితి నెలకొందనీ, పుస్తకాలు బ్యాగులు, ఇతర వస్తువులన్నీ క్లాస్‌రూమ్‌లలోనే పెట్టుకోవాల్సి వస్తోందనీ, ఈ సమస్యలను వెంటనే ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఎండి దృష్టికి, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి హాస్టల్‌కు అవసరమైన అన్ని వసతులు, అత్యవసర సౌకర్యాలు కల్పించేలా కమిటీ చర్యలు తీసుకుంటుందనీ తెలిపారు. గత పదేళ్లుగా నెలకు రూ.15,000 చొప్పున గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తూ, విద్యార్థులను కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్న ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయం అని అన్నారు. స్థానిక శాసనసభ్యులతో సమన్వయం చేసుకొని, కమిటీ ద్వారా ప్రభుత్వానికి నివేదించి అవసరమైన బడ్జెట్‌ను మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు.మైనార్టీ కమిషన్ సభ్యులు ఇషాక్ మాట్లాడుతూ ఇక్కడి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం జిల్లా మైనారిటీ సమస్యల పరిష్కారం, అవగాహన కల్పించడమే లక్ష్యంగా కమిటీ పర్యటిస్తోందన్నారు. అంతకుముందు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల చేరికలు, అధ్యాపకుల నియామకాల్లో రోస్టర్ అమలు తీరును పరిశీలించామని, కలెక్టరేట్‌లో ముస్లిం మైనారిటీ సంఘాల నుంచి వినతులు స్వీకరించామని తెలిపారు. గార్లదిన్నె రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో సమస్యలపై అందిన వినతి మేరకు ఇక్కడికి రావడం జరిగిందనీ, రాష్ట్రంలోనే అత్యధిక విద్యార్థులు కలిగిన పాఠశాలల్లో ఇది ఒకటి అని, ఉపాధ్యాయుల బోధన, భోజనం నాణ్యత బాగున్నప్పటికీ, మౌలిక వసతులు లేక దాదాపు 400 మంది విద్యార్థులు దుర్భర పరిస్థితుల్లో ఒకేచోట చదువుతూ, అక్కడే పడుకుంటున్నారనీ, 2016లో కేవలం 200 మంది విద్యార్థులు ఉన్నప్పుడు తరలించిన ఈ భవనాల్లో, ప్రస్తుతం 400 పైచిలుకు విద్యార్థులు ఉండటంతో స్థలం సరిపోవడం లేదన్నారు. విద్యార్థులకు అవసరమైన అదనపు తరగతి గదులు, హాస్టల్ భవనాలు, డైనింగ్ హాల్, ప్రేయర్ రూమ్, సరిపడా మరుగుదొడ్లు, తాగునీటి వసతిని యుద్ధప్రాతిపదికన సమకూర్చేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వేగవంతమైన చర్యలు చేపడతామని తెలిపారు.ఈ పర్యటనలో మైనారిటీ కమిటీ సభ్యులు ఇషాక్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రామ సుబ్బారెడ్డి, ఇతర అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతిని, జీవకోటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిదే

ప్రముఖ విద్యావేత్త క్రిష్ణారెడ్డి




**పులివెందుల, సెప్టెంబర్ 17 (సీమ వార్త):** ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన "ఎల్ నినో ప్రభావం, ప్రకృతి వైపరీత్యాలు మరియు ఓజోన్ పరిరక్షణ" అంశాలపై క్విజ్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థినులకు గురువారం బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థినులచే ఓజోన్ పరిరక్షణ, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, క్విజ్ మాస్టర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని నాశనం చేసే ప్రతి చర్య భవిష్యత్ తరాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. మానవ తప్పిదాల వల్లే వాతావరణ మార్పులు, వరదలు, కరువులు, ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి అనేక ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఓజోన్ పొర భూమికి సహజ కవచంగా పనిచేస్తూ సూర్యుని నుంచి వచ్చే హానికర అతినీలలోహిత కిరణాల నుంచి జీవరాశు లను రక్షిస్తోందని వివరించారు. ప్రకృతి సంపదను పరిరక్షించడం ద్వారా మాత్రమే మానవాళి భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనిత మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలిగించే కార్యకలాపాలను తగ్గించి, చెట్ల పెంపకం, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, కాలుష్య నివారణ వంటి చర్యలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు రాయబారులుగా మారి సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఓజోన్ డే సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో ఎల్ నినో ప్రభావం, వాతావరణ మార్పులు, ఓజోన్ పొర ప్రాముఖ్యత, వరదలు, భూకంపాలు వంటి అంశాలపై విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు అతిథులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. అనంతరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా విద్యార్థినులు ర్యాలీ నిర్వహించి, "ఓజోన్ రక్షణే భూమి రక్షణ", "పర్యావరణ పరిరక్షణే మానవాళి భద్రత", "ప్రకృతిని కాపాడుదాం -- భవిష్యత్తును రక్షిద్దాం" వంటి నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి, విజయలక్ష్మి, వినోద తదితరులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. కార్యక్రమ నిర్వహణలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు కీలక పాత్ర పోషించారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైయస్ మనోహర్ రెడ్డి

కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి స్పష్టీకరణ



**పులివెందుల సెప్టెంబర్ 17 (సీమ వార్త):** జరగబోవు మున్సిపల్ ఎన్నికలలో పులివెందుల చైర్మన్ అభ్యర్థిగా వైయస్ మనోహర్ రెడ్డి పోటీ చేస్తారని కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రకటించారు. రిజర్వేషన్ లో భాగంగా పులివెందుల మున్సిపల్ చైర్మన్ పదవి ఓపెన్ క్యాటగిరిలో వైయస్ మనోహర్ రెడ్డి పేరును వైసీపీ అధినేత జగన్ సూచించారని ఆ మేరకు ఆయన నిర్ణయం తీసుకున్నట్లు అవినాష్ రెడ్డి వెల్లడించారు

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు




**నల్లమాడ: సెప్టెంబర్17 (సీమ వార్త):** భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను గురువారం మండల పరిధిలోని వంకరకుంట గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. మురళీమోహన్,సి హెచ్ ఓ రామాంజులు,హెచ్ ఈ రామచంద్ర,ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడి టీచర్లు,ఆయాలు,పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం దేశ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ 25 సంవత్సరాలు ప్రజాసేవను పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన దీర్ఘాయు,ఆయు ఆరోగ్యాలుతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. మురళీమోహన్ మాట్లాడుతూ... దేశ ప్రగతి, అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడీ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. దీంతో ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత,అంగన్వాడి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.